సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 26 మార్చి 2025 | పేజీలు 8

# నంద్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్-వైస్ ఛైర్మెన్లకు

## పదవీ గండం..!

- విపక్ష వైసీపీలో విపక్షం
- ఛైర్ పర్సన్ ఏడాది పదవీ కాలం పై కన్నేసిన ఇద్దరు కౌన్సిలర్లు
- తెర వెనుక చక్రం తిప్పుతున్న కౌన్సిలర్ల భర్తలు
- ఒక్క దెబ్బకు రెండు పిట్టలు- అదే అజెండా..
- అధికార ముఖ్యనేతను ప్రసన్నం
- త్వరలో వైసీపీ నంద్యాల అధిష్ఠానం ముందు ప్రతిపాదనలు
- వైస్ ఛైర్మెన్ల పై బిసి,బలిజల కౌన్సిలర్ల కన్ను



నంద్యాల మున్సిపల్ కార్యాలయం

# ఆడపడుచు కోసం..


కర్రాల సాయంతో నడుస్తున్న కన్నడ భక్తుడు



- వందలాది కిలోమీటర్ల పాదయాత్ర
- భ్రామరీకి వాయనం సమర్పించేందుకని.. రోజుల తరబడి సాగుతున్న కన్నడీగులు
- మండుటెండలను లెక్కచేయని కన్నడ భక్తులు

భ్రమరాంబ దేవిని కన్నడీగులు ఇంటి ఆడపడుచుగా కొలుస్తారు.ఉగాది మహోత్సవాల కల్లా శ్రీశైలానికి చేరుకుంటారు.వందలాది కిలోమీటర్లు నడిచి ఆమె సన్నిధికి చేరుకోని పుట్టింటి సారే (పసుపు, కుంకుమ, గాజులు,వస్త్రాలు,పడి బియ్యం)సమర్పిస్తారు.కొన్ని వం దల ఏళ్లుగా ఈ ఆచారం సాగుతోందని పండితులు చెబుతున్నారు.ఈ నెల 27 నుంచి శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో వేలాదిగా కన్నడీగులు పాదయాత్రగా శ్రీశైలం వస్తున్నారు. ఎండలను సైతం లెక్క చేయకుండా నల్లమల అటవీ మార్గాన్ని దాటుకుంటూ సాగుతున్నారు.

శ్రీశైలం,మేజర్ న్యూస్:

కైలాస ద్వారం వద్ద కొబ్బరికాయలు సమర్పిస్తున్న దృశ్యం







నల్లమల అడవుల గుండా పాదయాత్రగా వస్తున్న కన్నడిగులు

### రేపటి నుంచి శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు

- కన్నడీగుల మయమైన శ్రీగిరి
- కన్నడ భక్తుల కోసం దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు
- ప్రతిరోజు అమ్మవారికి విశేష అలంకారం, వాహనసేవలు
- నేటితో ముగియనున్న స్వామి వారి స్పర్శ దర్శనం
- ఉగాది మహోత్సవాల్లో భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం29న ప్రభోత్సవం,వీరాచార విన్యాసాలు
- 30 ఉగాది పర్వదినం రోజున ఉదయం పంచాంగశ్రవణం, సాయంకాలం రథోత్సవం

4లో


పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తజనం

### త్రాగునీటి సమస్యను

## తక్షణమే పరిష్కరించాలి

➲ జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి


మాట్లాడుతున్న జడ్‌పి ఛైర్మన్ పాపిరెడ్డి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** వేసవిలో తాగునీటి ఎద్దడిపై మండలాల వారిగా గ్రామీణ నీటి సరఫరా విభాగపు అధికారులతో సమీక్ష నిర్వహించి ఆయా మండలాలలో తాగునీటి సమస్యలను గుర్తించి తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆదేశించారు. మంగళ వారం జిల్లా ప్రజా పరిషత్తు మినీ సమావేశ హాలులో జడ్‌పి ఛైర్మన్ అధ్యక్షతన వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి మరియు జిల్లా పరిషత్ నిధులతో మంజూరు చేయబడిన పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్తు నిధుల ద్వారా మంజూరైన ఎస్‌సి /ఎస్‌టి/డబ్ల్యూ మరియు సిడబ్ల్యూ ఈఎంఎఫ్ పనులను వెంటనే చేపట్టిజూలై నెలాఖరు నాటికి పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను

మిగతా 2లో

## మూడు కేజీల గంజాయి స్వాధీనం

గంజాయి కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్టు..రిమాండ్



సూర్య

బుధవారం | 26 మార్చి 2025



# ఆడపడుచు కోసం..



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** భ్రమరాంబ దేవిని కన్నడీగులు ఇంటి ఆడపడుచుగా కొలుస్తారు.ఉగాది మహోత్సవాల కల్లా శ్రీశైలానికి చేరుకుంటారు.వందలాది కిలోమీటర్లు నడిచి ఆమె సన్నిధికి చేరుకోని పుట్టింటి సారే (పసుపు, కుంకుమ,గాజులు, వస్త్రాలు, పడి బియ్యం)సమర్పిస్తారు.కొన్ని వం దల ఏళ్లుగా ఈ ఆచారం సాగుతోందని పండితులు చెబుతున్నారు.ఈ నెల 27 నుంచి శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో వేలాదిగా కన్నడీగులు పాదయాత్రగా శ్రీశైలం వస్తున్నా రు.ఎండలను సైతం లెక్క చేయకుండా నల్లమల అటవీ మార్గాన్ని దాటుకుంటూ సాగుతున్నారు.

**శ్రీశైలంతో కన్నడీగులకు అనుబంధం :** భ్రమరాంబ కన్నడీగురాలు. పరమేశ్వరుడిని వరించాలని తలంచుతుంది.దీంతో శివుడు ఓ భ్రమరమును (తుమ్మెదను) చూపించి అది నిలిచిన చోటుకు వస్తే తానే వరిస్తానని స్వప్నంలో చెప్పడంతో భ్రమరాంబదేవి భ్రమర అనుకరించింది.అయితే శ్రీశైలం వద్ద ఆగిన భ్రమర సమీపంలోనే భ్రమరాంబ వచ్చి నిలిచింది.. అక్కడికి వృద్ధుడి రూపంలో వచ్చిన పరమేశ్వరుడు స్వప్నంలో అగుపించింది.తానేనని చెప్పడంతో ముదుసలి వేషంలో ఉన్న శివుడిని వివాహమాడింది.అందుకే శ్రీశైల క్షేత్రంలో వృద్ధ మల్లికార్జున స్వామికి ప్రత్యేక ఆలయం ఉంది.భ్రమరాంబ దేవిని మల్లికార్జున స్వామి వరించడంతో కన్నడిగులు ఆమెను తమ ఆడపడుచుగా బావిస్తారు. ప్రతిఏటా శ్రీశైలానికి సారెతోరావడం సంప్రదాయంగా మారింది. ఇందులో భాగంగానే భ్రమరాంబకు సమర్పించేందుకు మిరియాల చూర్ణాన్ని (మిరియాలపట్లు) తీసుకొస్తారు.మహాశివరాత్రి ఉత్సవాల భక్తుల రద్దీతో అమ్మవారికి తలపోటు వస్తుందన్న భావనతో తమ ఆడపడుచుకు ఆ కష్టాన్ని తొలగించాలని మిరియాల పట్టును తీసుకుని వస్తారని ప్రతీతి. శ్రీశైలానికి బయలుదేరే ముందు కన్నడీగులు తమ ఇంట్లో అఖండ జ్యోతిని వెలిగించి వస్తారు.ఈ జ్యోతి మల్లన్న దర్శనం అనంతరం ఇంటికి తిరిగి వెళ్లే వరకు వెలుగుతుండన్ను అపార విశ్వాసం వీరిది.

**వందలాది కిలోమీటర్ల నుంచి పాదయాత్రగా.. :** కర్ణాటక రాష్ట్రంలోని బైస్వాల్, కన్నల్ని, కూడలి,కపాలి,సోలాపూర్, బాగల్ కోటా, అత్తిని,బళ్లారి,గుల్బర్గ్,ఉగ్రీ,సింధన కుసూర్, అరి కెరి,రాయచూర్ వంటి, మహారాష్ట్రలోని కొన్ని సుదూర ప్రాంతాల నుంచి వందలాది కిలోమీటర్లు కాలినడకన వస్తున్నారు. ఇందు కోసం 15 రోజులు నుంచి లేదా నెల ముందు తమ సొంత ప్రాంతాల నుంచి బయలుదేరారు.



**కోర్కెలకొండలో..:**పెద్దచెరువు,భీముని కొలను ప్రాంతాల మధ్యలో వెలసిన కోర్కెల కొండలో కన్నడీగులు తమ ఆచార సాం ప్రదాయలను నేటికీ కొనసాగిస్తున్నారు.తమ మనసులోని కోర్కెలు నెరవేరాలంటూ వృక్షాలకు కాషాయ రంగు వస్త్రంతో ఊయ లకట్టి అందులో ఏదైనా వస్తువును వుంచి నమస్కరిస్తారు.కొందరు సొంత నిర్మాణ స్వప్నాన్ని నిజం చేసుకునేందుకు అక్కడ ఉన్న కొండ రాళ్లను ఒకదానిపై ఒకటి అమర్చుతారు.

**ఆత్మకూర్ నుంచి శ్రీశైలానికి పాదయాత్ర ఇలా :** సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన ఆత్మకూరు దగ్గర వెంకటాపురం గ్రామానికి చేరుకుంటున్నారు.అక్కడ వీలైతే కాసేపు సేదతీరి పంట పొలాల మార్గం గుండా అటవీమార్గంలో ప్రవేశిస్తారు.బైర్లూటి వీరాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని, నాగలూటి వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత తిప్పలపై నడుస్తూ దాదాపు 16 కిమీ దూరంలో ఉన్న పెచ్చేరువు గూడేనికి చేరుకుంటారు.ఇక్కడ చాలా మంది కొద్దిసేపు సేద తీరుతారు. అక్కడి నుంచి తిప్పలు అటవీ మార్గం గుండా 18 కి.మీ. నడిచి భీముని కొలను ప్రాంతానికి చేరుతారు.అక్కడినుంచి మరో5 కి.మీ. దూరంలో ఉన్న హఠకేశ్వరం,ఆ తర్వాత 6 కి.మీ దూరంలో ఉన్న శ్రీశైల క్షేత్రానికి చేరుకుంటున్నారు.

**భక్తులతో కిక్కిరిసిన ఆలయ క్యూలైన్లు :** శ్రీగిరిపై 27 వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఉగాది మహోత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీశైలంలో భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో శ్రీశైలంలో భక్తుల రద్దీ నెలకొంది.పవిత్ర పాతాళగంగాలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనానికి ఆలయ క్యూలైన్లో బారులు తీరారు.దీంతో భక్తుల రద్దీతో క్యూలైన్ లన్నీ కిక్కిరిసాయి.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## మూడు కేజీల గంజాయి స్వాధీనం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని షరీన్‌నగర్‌లో నివాసముంటున్న ముగ్గురు వ్యక్తులపై గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు 4వ పట్టణ ఎస్ఐ గోపినాథ్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు షరీన్ నగర్‌కు చెందిన పఠాన్ ఇమ్రాన్ ఖాన్, కె దిలీప్, బచ్చు రమణలు కల్లూరు నుండి దేవనగర్‌కు వెళ్లే హంద్రీ బ్రిడ్జి సమీపంలోని చెంచునగర్‌లో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం రావడంతో దాడులు చేసి నింధితుల వద్ద నుండి 3కేజీల400గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఈ నెల 31వ తేదీ లోగా ఈకేవైసి చేయించుకోండి

**తహశీల్దార్ నారాయణ రెడ్డి**

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఈ నెలన 31వ తేదీలోగా ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని బనగానపల్లె తహశీల్దార్ నారాయణ రెడ్డి తెలిపారు. పౌరసరఫరాల శాఖా వారు జిల్లాలో ఇప్పటి వరకు ఈకేవైసి నమోదు చేయించుకోవాలని తెలియజేడం జరిగిందని లేకపోతే రేషన్‌కార్డు నుండి సభ్యులను తొలగించడం జరుగుతుందని అన్నారు. నంద్యాల జిల్లాలో 15లక్షల77వేల536 రేషన్‌కార్డులకు ఇప్పటి వరకు 14లక్షల4వేల647మంది ఈకేవైసి చేయించుకున్నారని ఇంకా 1లక్షా73వేల289మంది కార్డుదారులు ఈకేవైసి చేయించుకోవాల్సి ఉందని తప్పనిసరిగా రేషన్ డీలర్ల వద్ద లేక స్థానిక గ్రామ సచివాలయాల వద్ద ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని నిత్యావసర సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం జాతీయ సమాచార సంస్థ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ సమీకరిస్తున్నారని తెలిపారు. ఇందుకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందని ఆయన అన్నారు.

# మున్సిపల్ ఛైర్‌పర్సన్ - వైస్ ఛైర్మెన్లకు పదవీ గండం..!

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తోపాటు వైస్ చైర్మెన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలిలకు పదవీ గండం ముంచుకొస్తుంది. ఏడాది మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మెన్లపై కొందరు కౌన్సిలర్లు కన్నెశారు. విపక్ష వైసీపీలో ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లు విపక్ష పాత్రను పోషించేందుకు రంగం సిద్ధమైంది. పదవులపై కన్నెసిన కౌన్సిలర్ల భర్తలు, కౌన్సిలర్లు తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. ప్రధానంగా మున్సిపల్ చైర్ పర్సన్ గిరిపై కన్నెసిన ఇద్దరు వైసీపీ నాయకులు ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న వ్యూహంతో అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఒక మహిళా కౌన్సిలర్ భర్త అధికార టీడీపీ ముఖ్య నేతను కలసి ప్రసన్నం చేసుకున్నారు.ఆ నాయకుడు త్వరలో తన ప్రతిపాదనను వైసీపీ నంద్యాల అధిష్టానం ముందు ఉంచేందుకు వ్యూహ రచన చేస్తున్నారు. వైస్ చైర్మెన్ గిరిలపై నంద్యాల నియోజకవర్గంలో అత్యధిక ఓటు బ్యాంక్ కలిగిన బలిజ, బిసిల నేతలు దృష్టి సారించారు. దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్‌రెడ్డి మున్సిపాలిటి, కార్పొరేషన్‌లలో అవిశ్వాస తీర్మాణంపై నాలుగేళ్ళ కాలాన్ని నిర్ధారిస్తూ ఆయన పాలనలో జీవోను తీసుకొని వచ్చిన విషయం పాఠకులకు విధితమే. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ నాలుగేళ్ళ పదవీ కాలం మార్చి 18న ముగిసింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విపక్ష వైసీపీ పాలనలో ఉన్న మున్సిపాలిటిలు, కార్పొరేషన్‌లలో కూటమి పాగా వేస్తున్న విషయం పాఠకులకు విధితమే. కౌన్సిల్ నాలుగు సంవత్సరాల పదవీ కాలం ముగియడంతో అవిశ్వాస తీర్మాణంపై విపక్ష వైసీపీలో ఆ పార్టీ కౌన్సిలర్లు చురుకుగా పావులు కదుపుతున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

రాష్ట్ర వ్యాప్తంగా 2021వ సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వ హాయాంలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. మార్చిలో ఎన్నికలు జరుగగా 15న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. 18న చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో చైర్మెన్ గిరిపై అప్పటి అధికార పార్టీ వైసీపీలో తీవ్ర పోటీ నెలకొంది. ముందుగా వైసీపీ కేంద్ర పాలక మండలి సభ్యులు రాజగోపాల్‌రెడ్డి సతీమణి లలిత పేరు తెర పైకి వచ్చింది. అప్పటికే మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉన్న దేశం సులోచన రెండవ సారి అవకాశం కోసం ప్రయత్నించారు. ఇదే సమయంలో అప్పటి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డ సతీమణి నాగిని రవి సింగారెడ్డి అనూహ్యంగా తెర పైకి వచ్చారు. నంద్యాల మున్సిపల్ చైర్మెన్ గిరిని జనరల్ మహిళకు కేటాయించారు. లలిత 32వ వార్డు నుంచి నాగిని రవిసింగారెడ్డి 36వ వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో రేస్‌లో ఉన్న దేశం సులోచన 18వ వార్డు నుంచి నిలబడి గెలుపొందారు. అప్పటి అధికార వైసీపీలో తీవ్ర పోటీ నెలకొనడంతో వైసీపీ అధిష్టానం మున్సిపల్ చైర్ పర్సన్‌ను మైనార్టీకి కేటాయిస్తూ నిర్ణయించడంతో 29వ వార్డు నుంచి పోటీ చేసి గెలుపొందిన షేక్ మాబున్ని సా పేరును నంద్యాల అధిష్టానం తెరపైకి తెచ్చి చైర్‌పర్సన్ స్థానంలో ఆమెను కూర్చొపెట్టింది. అప్పటి నుంచి వైసీపీ నేత మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నంద్యాల అధిష్టానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన తన అసంతృప్తిని తన వద్దకు దూతలుగా వచ్చిన వైసీపీ నేతల ముందు ఉంచిన విషయం పాఠకులకు విధితమే. అప్పటి నుంచి ఆయన నంద్యాల అధిష్టానానికి దూరంగా ఉంటూ వస్తున్నారు. దివంగత వైఎస్సార్ తీసుకొని వచ్చిన జీవో ప్రకారం నాలుగేళ్ళ పదవీ కాలం ముగియడంతో వైసీపీలోని ఇద్దరు మహిళా కౌన్సిలర్ల భర్తలు తమ సతీమణుల కోసం చైర్ పర్సన్ స్థానంపై గురి పెట్టారు. ఆ ఇద్దరిలో ఒకరు ఇప్పటికే అధికార టీడీపీ ముఖ్య నేతను కలసి తన మనసులోని మాటను బయట పెట్టినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.



చైర్ పర్సన్ మాబున్ని సా



వైస్ చైర్మెన్ - 1 గంగిశెట్టి శ్రీధర్



వైస్ చైర్మెన్ - 2 - పాంషావలి

ఇక పోతే వైస్ చైర్మెన్‌గా వైసీపీ అధిష్టానం మొదటి విడతలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన గంగిశెట్టి శ్రీధర్‌ను ప్రకటి ంచింది. అప్పటి అధికార వైసీపీ మున్సిపాలిటిలలో 2వ వైస్ చైర్మెన్‌కు అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం పాఠకులకు విధితమే. శిల్పా వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పాంషావలి రాష్ట్ర అధిష్టానం ముఖ్య నేతల వద్ద చక్రం తిప్పడంతో ఆయన రెండవ వైస్ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టారు. విపక్ష వైసీపీలో అవిశ్వాస తీర్మాణంలో విపక్ష పాత్ర పోషిస్తున్న కౌన్సిలర్ల భర్తలు, కౌన్సిలర్లు చైర్మెర్ పర్సన్ గిరితోపాటు వైస్ చైర్మెన్లపై గురి పెట్టారు. రెండు వైస్ చైర్మెన్లపై బలిజ, బిసి సామాజిక వర్గాలకు చెందిన నాయకులు తమకు అవకాశం కల్పించాలని నంద్యాల అధిష్టానాన్ని కోరే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద వైఎస్సార్ విడుదల చేసిన జీవో పదవి కాలం నంద్యాల మున్సిపల్ కౌన్సిల్‌కు ముగియడంతో విపక్ష వైసీపీలో విపక్ష పాత్ర పోషించేందుకు అస్త్ర సస్త్రాలు సిద్ధం అవుతుండటంతో అధికార టీడీపీ విపక్ష వైసీపీ చేతిలో ఉన్న మున్సిపాలిటీని దక్కించుకునేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలనలో నిమగ్నమైంది. మొత్తం మీద ఉగాది, రంజాన్ పండుగల తర్వాత అవిశ్వాస తీర్మాణం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాలను కొనసాగిస్తాం


భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు,విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ యువ కిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాలను కొనసాగిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్ కుమార్ అన్నారు. మంగళవారం రాయలసీమ యూనివర్సిటీ నందు భగతసింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎన్ నరసింహులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం శరత్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో నాటి బ్రిటీష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పోరాటం ఎనలేనిదన్నారు. భారతీయులకు సంపూర్ణ స్వేచ్ఛావాయులు కావాలని, దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న బ్రిటీష్ అధికారులు స్పందించడం లేదని తలచి నాడు బ్రిటీష్ వాళ్లు జరిపిన జలియన్ వాలా బాగ్ దురాగతాన్ని రోజు తలుచుకుంటూ భారతీయుల రక్తంతో తడిచిన మట్టిని తీసుకెళ్లి రోజు స్మరించుకుంటూ బ్రిటిషర్ల భరతం పట్టాలని భగత్‌సింగ్ వారి సహచర బృందం బ్రిటీష్ పార్లమెంట్ భవనంపై బాంబుల దాడులు కురిపించి బ్రిటీషర్ల చెవులకు పట్టిన చిల్లులను వదిలించారన్నారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భగత్‌సింగ్ మరియు స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలను వక్రీకరిస్తుందని మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు సురేష్,ఈశ్వర్,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**– వ్యవసాయ యాంత్రీకరణను సద్వినియోగం చేసుకోండి**
**– మండల వ్యవసాయ అధికారి**


సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ఏపీ మార్క్‌ఫ్రెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో కంది, మినుము, శనగ పంటల కొనుగోలు కేంద్రాలను రైతు కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు కలిగిన దిగుబడులను సిఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు వారికి కేటాయించిన తేదీ ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి పంటను విక్రయించుకోవచ్చని తెలిపారు. శనగ రూ.5650లు, కందులు రూ.7500లు, మినుములు రూ.7400లుగా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద 50 శాతం సబ్సీడితో రోటావేటర్, థైవాన్ స్ప్రేయర్లు, విత్తన గొర్రు, తదితర వ్యవసాయ పనిముట్లు రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మోత్కూరు వెటర్నరీ డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశు భీమా కోసం ప్రీమియం రూ.400 చెల్లిస్తే పశువులు అకాల మరణం సంభవిస్తే భీమా కింద రూ.30 వేలు పొందవచ్చని తెలిపారు. అలాగే మోత్కూరు, మాధవరం గ్రామాల్లో వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్‌కుమార్ రెడ్డి, నాగలింగం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృష్ణ స్వామి, నాగేంద్ర, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేటివ్ బిజినెస్ ఐడియాలలో
# శ్రీరామకృష్ణ విద్యార్థులకు మొదటి స్థానం


ఇన్నోవేటివ్ బిజినెస్ ఐడియాలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు మెమోంటో అందజేస్తున్న దృశ్యం



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** అనంతపూర్‌లో నిర్వహించిన ఇన్నోవేటివ్ బిజినెస్ ఐడియాలలో స్థానిక శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి స్థానం సాధించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ఆంధ్రా యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ఆచార్య గొల్లపాలి నాగేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ డైరెక్టర్ జవహర్‌బాబులు హాజరయ్యారు. డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, అధ్యాపకులు సాధిక్, శ్రావణికుమారి, ఇంతియాజ్ అహమ్మద్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అటల్ ఇంకువేషన్ ద్వారా విజయం సాధించిన బృందంకు అభినందనలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి వాటిల్లో పాల్గొని తమ ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. జవహర్‌బాబు మాట్లాడుతూ అటల్ ఇంకుబేషన్ సెంటర్ ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత, పట్టుదలను బయటపెడుతూ చక్కగా ముందుకు వెళుతున్నారన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంకుబేషన్ సెంటర్‌లో పాల్గొని విజయం సాధించిన బృందానికి, ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## ఏప్రిల్ 1 నుంచి సదరం స్లాట్‌ల పునః ప్రారంభం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :**
దివ్యాంగుల పింఛన్ల పరిశీలన కారణంగా జనవరిలో విడుదల కావాల్సిన సదరం నమోదు కార్యక్రమాన్ని నిలిపి వేశారు. వికలాంగుల సంఘాల పిలుపు మేరకు ఏప్రిల్ 1 నుంచి ఈ కార్యక్రమాన్ని పునః ప్రారం భిస్తున్నట్లు ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన ఏరియా, టీచింగ్ ఆసుపత్రులు, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రులలోనూ ప్రతి మంగళవారం ఈ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

# పోటాపోటీగా జరిగిన పంచాయితీ వేలం పాటలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మేజర్ గ్రామ పంచాయితీ కార్యాల యంలో ఆదోని డిఎల్‌పిఒ నూర్జాహాన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన వారపు సంత మార్కెట్,బస్టాండ్,కమేలా,సుజలా స్రవంతిలకు జరిగిన వేలం పాటలు మంగళవారం పోటాపోటిగా




జరిగాయి. ఒక సంవత్సరానికి నిర్వహించిన వేలం పాటలో వారపు సంత మార్కెట్ రూ.ఒక లక్షా 90 వేలకు మాటసూగురు ఈశ్వరప్ప దక్కించుకున్నారు.బస్టాండ్ వాహనాల రుసుం వసూల్ రూ.2,10,000కు వెంకటగిరి దక్కించుకున్నారు.కమేలా రూ.71,500లకు ఎడవల్లి మల్లికార్జున దక్కించుకున్నారు.సుజలా స్రవంతి రూ.55,000లకు చలువాది పంపాపతి దక్కించుకున్నారు. జరిగిన వేలం పాట ద్వార గత ఏడాది కంటే ఈ సారీ గ్రామ పంచాయితీకి రూ.ఒక లక్షా57 వేలు ఆదాయం చేకురింది.వేలం పాట కార్యక్రమంలో ఈఒపిఆర్డీ చక్రవర్తి,గ్రామ కార్యదర్శిరాజశేఖర్,వేలం దారులు,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడ్‌కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలి – సిపిఎం


వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో ఇళ్లు లేని నిరుపేద లబ్ధిదారులకు టిడ్‌కో గృహాలను ఇచ్చి ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి గృహాలను ఆక్రమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ప్రజా చైతన్య యాత్రలో తెలుసుకున్న ప్రజల సమస్యలపై మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా, మున్సిపల్ కమీషనర్ నిరంజన్ రెడ్డిలకు వినతిపత్రం అందించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీటిపై ప్రస్తావించి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు కోరారు. అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ టిడ్‌కో గృహాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. అంగన్‌వాడీ, హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసి రేషన్ సరుకుల పంపిణీ వాహనం, తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. రాత్రి పూట దొంగలతో ప్రజలు భయపడుతున్నారని గేట్ ఏర్పాటు చేసి సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే పట్టణంలో నెలకొన్న పలు సమస్యలపై అధికారులకు విన్నవించారు. పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు యేసురత్నం, పట్టణ కార్యవర్గ సభ్యులు నరసింహ, మహమ్మద్ గౌసు, వెంకటలింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు, మౌలాలి, జైలాన్, శివ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయకు ఎంపికైన శివకుమార్ గౌడ్


శివకుమార్ గౌడ్

**దేవనకొండ మేజర్ న్యూస్ :** స్థానిక యఫ్ఆర్ హై స్కూల్ నందు చదువుతున్న ఈడిగ శివకుమార్ గౌడ్ నవోదయకు ఎంపిక కావడం జరిగిందని కరె స్పాండెంట్ రఘునాథ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధనుజ మోహన్ గౌడ్ దంపతుల కుమారుడు శివకుమార్ గౌడ్ మా పాఠశాలలో 5వ తరగతి చదువుతూ ఈ యేడాది జనవరిలో నవోదయ ప్రవేశ పరీక్ష రాయడం జరిగిందని అయితే మంగళవారం విడుదలైన ఫలితాలలో శివకుమార్ ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.మంచి ప్రతిభ కనబరచిన విధ్యార్థి శివకుమార్ గౌడ్‌ను యఫ్ఆర్ పాఠశాల అధ్యాపకులు మరియు కుటుంబ సభ్యులు అభినందించారు.

# వాము,ఎండుమిర్చి క్రయవిక్రయాలు నిలిపివేత

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ ః** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో వాము,ఎండుమిర్చి అమ్మకాలను ఈ నెల 26వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు క్రయవిక్రయాలు నిలిపివేసినట్లు మార్కెట్‌యార్డు కార్యదర్శి జయలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాము, ఎండుమిర్చి వ్యాపారస్తుల అసోసియేషన్ అభ్యర్థన మేరకు వాటి అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశామని పేర్కొన్నారు. కావున రైతులు ఏప్రిల్ 1వ తేదీవరకు వాము, ఎండు మిర్చిని మార్కెట్‌యార్డుకు తీసుకురాకూడదని సూచించారు.

# భూ సర్వేపై అవగాహన సదస్సు



**ఉయ్యాలవాడ, మేజర్ న్యూస్ :** భూముల రీసర్వే లో భాగంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఆర్ పాంపల్లె గ్రామంలో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రసా ద్ బాబు, మండల సర్వేయర్ విజయలక్ష్మిలు సభలో పాల్గొన్న రైతులు అడిగిన ప్రశ్నలకు జవాబు ఇచ్చారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడానికే ఈ సభ ఏర్పాటు చేశామని అన్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎస్ కొత్తపల్లె గ్రామంలో రీ సర్వే పనులు 90 శాతం పూర్తి అయ్యాయని అన్నారు. పెద్ద ఎమ్మనూరు గ్రామంలో కూడా రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. గ్రామ సర్వేయర్లు రమణ, శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు పురపాలక సంఘం
సవరణ నోటిఫికేషన్
(Under Rule 169(1)Sub rule 3(c)of GO.MS.No 04,MA&UD, Dt. 09-01-2025)
Roc. No> 547117/2023/ఏ1 తేదీ ః 25-03-2025.

తేదీః25-03-2025న ప్రచురించిన నోటిఫికేషన్‌ను ఈ క్రింది విధముగా అనగా "శిల్ప కాలనీ యందు వంక నుండి 80'-0 రోడుz"T**&Juction వరకు 50'0" వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రోడ్డు నందు స్థలం కోల్పోయినవారు పరిహారం కొరకు (TDR)ఈ కార్యాలయమునకు ఆన్‌లైన్ TDR Website దరఖాస్తు చేసియున్నారని సరి చూసుకొనవలెనని తెలియజేయడమైనది.

సం/-
కమీషనర్
ఎమ్మిగనూరు పురపాలక సంఘం

# రేపటి నుంచి శ్రీశైలంలో..
# ఉగాది మహోత్సవాలు



ఉగాది బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీశైలం మహా పుణ్య క్షేత్రం

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్స వాలను వైభవంగా నిర్వహించనున్నారు. కర్ణాటకతో పాటు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తుండటంతో శ్రీగిరి క్షేత్రం కిక్కిరిసింది.భక్తులకు కావాల్సిన ఏర్పాట్ల ను ఇప్పటికే అధికారులు పూర్తి చేశారు. పోలీసు, అటవీ,వైద్యశాఖ అధికా రులు సమన్వయం తో ఉత్సవాల ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు.27 ఉదయం 8.45 గంటలకు స్వామివారి యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలు ప్రారంభమ వుతాయి.ఆ తర్వాత వేద స్వస్తి,శివసంకల్పం, గణపతిపూజ, పుణ్యాహ వాచనం, చండీశ్వర పూజ, కంకణపూజ, ఋత్విగ్వరణం,దీక్షా కంకణధా రణ,అఖండదీపారాధన, వాస్తుపూజ, మండపారాధన, రుద్రకలశస్థాపన తదితర పూజలు నిర్వహిస్తారు.భ్రమరాంబాదేవి ఆలయంలో విశేష కుం కుమార్చ నలు నవావరణార్చనలు, చండీహోమం,అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, నిత్యహవ నములు వంటి ప్రత్యేక పూజలు జరిపిస్తారు.

**భక్తులు సేదతీరేందుకు చలువ పందిర్లు :** భక్తులు సేదతీరేందుకు వీలుగా టోల్‌గేట్ వద్ద గల బసవవనం, సిబ్బంది వసతి గృహాల వద్ద గల బాలగణేశవనం,పాతాళగంగ మార్గములోని శివదీక్షా శిబిరాలు, ఆలయ పుష్కరిణి వద్దగల శ్రీపర్వతవనం, ఆలయ దక్షిణమాడవీధిలో గల రుద్రాక్షవనం, శివాజీ గోపురానికి ఎదురుగా గల శివాజీవనం, మల్లమ్మకన్నీరు మొదలైనచోట్ల ఈ చలువపందిర్లు వేయబడ్డాయి.మాడవీధిలో కూడా చలువపందిర్లు వేయడం జరిగింది.అదేవిధంగా కాలిబాట మార్గములోని వెంకటాపురం, నాగలూటి,దామర్లగుంట, పెద్దచెరువు,కైలాసద్వారం, మొదలైన చోట్ల కూడా చలువ పందిర్లు వేయడం జరిగింది.అలాగే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు చలువపందిర్ల వద్ద ఆరుబయలు ప్రదేశాలలో తాత్కాలిక విద్యుద్దీకరణ ఏర్పాటు చేశారు.

**మంచీనీటి సరఫరా :** ఉగాది మహోత్సవాలలో రోజుకు 1 కోటి 36 లక్షల 20 వేల లీటర్ల నీటిని సరఫరా చేయడం జరుగుతోంది.క్షేత్రపరిధిలో మహాశివరాత్రిలో ఏర్పాటు చేయబడిన మంచినీటి కుళాయిలన్నింటికి ఉగాది ఉత్సవాలలో వినియోగించుకునే వీలు కల్పించబడింది.క్షేత్రపరిధిలో పలుచోట్ల గల సుమారు 450 పైగా మంచినీటి కుళాయిలను భక్తులకు అందుబాటులోకి తేవడం జరిగింది.ఉగాది ఉత్సవాల సందర్భంగా రద్దీకి తగినట్లుగా అవసరమైన ఔషధాలను దేవస్థానం వైద్యశాలలో అందుబాటులో ఉంచడం జరిగింది.

**అన్నప్రసాద వితరణ :** భక్తులకు ఆలయ సమీపంలో గల అన్నపూర్ణాభవనములో అన్నప్రసాదాలు అందజేయబడుతున్నాయి.అదేవిధంగా నాగలూటి, కైలాసద్వారం, క్షేత్రపరిధిలోని పలుచోట్ల కన్నడ భక్తబృందాల వారు అన్నదానం చేయడం జరుగుతోంది.అన్నదానం చేసే సేవాసంస్థలన్నింటికి కూడా దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది.

**వైద్య సేవలు :** ఉగాది ఉత్సవాల సందర్భంగా రద్దీకి తగినట్లుగా అవసరమైన ఔషధాలను దేవస్థానం వైద్యశాలలో అందుబాటులో ఉంచడం జరిగింది.అదేవిధంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేంద్రం ద్వారా కూడా భక్తులు వైద్యసేవలను పొందవచ్చును. పారిశుద్ధ్య నిర్వహణకు%ఎ శీ%గాను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లాగానే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ దిశలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా తెలుగు భాషతో పాటు కన్నడభాష,హింది, ఆంగ్లభాషలలో కూడా సూచికబోర్డులను ఏర్పాటు చేశారు.భక్తులకు సేవలను అందించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛంద సేవకుల సహకారాన్ని తీసుకోవడం జరిగింది. ఉత్సవాలలో భక్తులను అలరించేందుకు దక్షిణమాడ వీధిలో గల ఉద్యానవనం, ఆలయపుష్కరిణి వద్దగల భ్రామరీకళావేదిక వద్ద, శివదీక్షా శిబిరాల వద్ద,దేవస్థానం గోసంరక్షణశాల సమీపంలో గల యాంఫీథియేటర్ వద్ద పలు కన్నడ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**సమన్వయ సమావేశం :** ఉగాది మహోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఈ నెల 8వ తేదీన విజయపుర (బీజాపూర్) కర్ణాటక, మహారాష్ట్ర భక్తుల బృందాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ శివాచార్యమహాస్వామి వారు కూడా ఈ సమావేశానికి విచ్చేయడం జరిగింది.

**ఉగాది ఉత్సవాల్లో ముఖ్యమైన కార్యక్రమాలు :** 27న భృంగివాహనసేవ, మహాలక్ష్మి అలంకారం,28న కైలాస వాహన సేవ,మహాదుర్గ అలంకారం, 29న నందివాహన సేవ, మహా సరస్వతి అలంకారం, ప్రభోత్సం,వీరాచార విన్యాసాలు,అగ్నిగుండ ప్రవేశం,30 ఉగాది రోజు పంచాంగ శ్రవణం, రథోత్సవం,శ్రీ రమావాణిసేవిత రాజరాజేశ్వరి అలంకారం, 31న పూర్ణాహుతి,అశ్వవాహన సేవ భ్రమరాంబాదేవి నిజాలంకరణ

**నేటితో ముగియనున్న స్వామివారి స్పర్శ దర్శన భాగ్యం :** జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల క్షేత్రంలో ఈ నెల 27 నుంచి ఉగాది మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో నేటి సాయంత్రం వరకు మాత్రమే స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం ఉండటంతో కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.27 నుంచి 31 ఉత్సవాలు ముగిసే వరకు భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంది.దీంతో భక్తుల రద్దీతో శ్రీశైల క్షేత్రం కన్నడీగుల మయమైంది.



చలువ పందిర్ల కింద సేదతీరుతున్న భక్తులు




ఆలయ ప్రధాన వీధుల్లో భక్తుల రద్దీ



భక్తుల వాహనాలు

## రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలకు ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థిని



విద్యార్థినికి రాజ్యాంగ పుస్తకాన్ని అందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగే రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025పోటీలకు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో ఎంఎస్సీ జువాలజీ ద్వితీయ జువాలజి ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ తాహెరా బేగం ఎంపికైంది. మంగళవారం స్థానిక డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.ఎస్ షావలి ఖాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి లోకనాథలు విద్యార్థిని అభినందించి రాజ్యాంగం పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్ మాట్లాడుతూ వన్ నేషన్-వన్ ఎలక్షన్ అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన 10మంది విద్యార్థుల్లో తన స్థానాన్ని సంపాదించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి వేదికగా అసెంబ్లీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి పార్లమెంట్ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లోకనాథ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 150మంది విద్యార్థుల్లో తన ప్రతిభను ప్రదర్శించి పైస్థాయి పోటీలకు ఎంపికయ్యేందుకు శిక్షణ, ప్రోత్సాహాన్ని అందించిన అధ్యాపకులను, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మహబూబ్ బాషా, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పాల్ కృపాకర్, డాక్టర్ ఎస్ఎస్ఎం హుస్సేనిలు పాల్గొన్నారు.

## మెప్మా అధికారిపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐక్యసంఘాల ఓబిలు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మెప్మా అధికారి భాస్కర్‌రెడ్డిపై కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని లిటిల్ రోజెస్ పట్టణ సమాఖ్య ఓబిలు డిమాండ్ చేశారు. మంగళవారం సిఆర్‌సి బిల్డింగ్‌లో లిటిల్ రోజెస్ పట్టణ మహిళా సమాఖ్య జనరల్ బాడీ మీటింగ్‌కు 45ఐక్య సంఘాల ఓబిలు హాజరయ్యారు. ఇందులో టిఎల్ఎఫ్ ఓబి ఎన్నిక కొత్తగా టిఎల్ఎఫ్ ఓబిల ఎన్నికైన చర్చ జరిగింది. ఈ చర్చలో కొత్తగా ఓబిలు ఉండడానికి వచ్చిన సోమశేఖరమ్మ, వీర నారాయణమ్మ, కె లక్ష్మీదేవిలకు ఎవ్వరు మద్దతు ఇవ్వలేదు ఓబిలందరు పాత ఓబిలైన టి కుల్లాయమ్మ, కె లక్ష్మిలను కొనసాగాలని మొత్తం 40మంది ఓబిలు నిర్ణయించడం జరిగింది. అయితే మెప్మా సిఎంఎం అధికారి భాస్కర్‌రెడ్డి మెజార్టీ లేని సోమశేఖరమ్మ, వీరనారాయణమ్మ, కె లక్ష్మీదేవిలను కొనసాగించాలని ప్రయత్నాలు చేస్తున్నారని కావున కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



మున్సిపల్ సమావేశంలో
మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మాబున్నీసా



హాజరైన కౌన్సిల్ సభ్యులు

- పనులు చేయలేకపోతే వెళ్ళండి..
- డైనమిక్ అధికారులను తెచ్చుకుంటాం..
- మున్సిపల్ చైర్‌పర్సన్
- తెచ్చుకోండి.. వెళ్ళిపోతాం.. మున్సిపల్ ఇంజనీర్
- కౌన్సిల్‌లో అధికారుల తీరుపై కౌన్సిలర్ల మండిపాటు
- మున్సిపల్ ఇంజనీర్ క్షమాపణలు చెప్పాలని కౌన్సిలర్ల పట్టు
- సభ నుంచి నిష్క్రమించిన మున్సిపల్ ఇంజనీర్ గుర్రప్ప యాదవ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా జరిగింది.. మున్సిపల్ అధికారుల తీరుపై కౌన్సిలర్లు మండిపడ్డారు. కౌన్సిల్‌లో లేదని కౌన్సిలర్లకు అధికారులు స్పందించడం లేదని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ కౌన్సిపల్ జనరల్ బాడీ సమావేశం చైర్‌పర్సన్ షేక్ మాబున్నీసా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అజెండాలోని 33 అంశాలకు పచ్చజెండా ఊపారు. ఏకంగా అన్ని అంశాలను కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రధానంగా వేసవి దృష్టిలో ఉంచుకొని నంద్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్, కూడళ్ళలో గ్రీన్ షాడో నెట్ ఏర్పాటు చేయాలని, అందుకు రూ.11.30 లక్షలు సాదారణ నిధుల నుంచి ఖర్చు చేయాలని తీర్మాణం చేశారు. అలాగే నంద్యాల పట్టణంలోని నీటి సరఫరా చేయలేని ప్రాంతాలు బొగ్గులైన్ ఏరియా, ఆటోనగర్, ఆర్టీసీ కాలనీ, మోడల్ కాలనీ, ఎస్ఆర్‌బీసీ కాలనీ, నంద్యాల పట్టణంలో కలిసిన పంచాయతీలకు డివైడర్లలో మొక్కలు పెంచుటకు, వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని తరువాత చేయడానికి సాధారణ నిధుల నుంచి ఈపనులు చేపట్టడానికి రూ.10లక్షలు కేటాయిస్తూ మరో తీర్మాణం చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా నమాజ్ చేయుటకు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి భీమవరం గ్రామం వెళ్లే రహదారిలో ఉన్న ఈద్గాలో ప్రహారీగోడలకు, మినార్లకు రంగులు, ఎండల తీవ్రత దృష్ట్యా షామియానాలు, తాగునీటి వసతి, డిజిటల్ సౌండ్ సిస్టం, శానిటేషన్ పనులు చేయుటకు రూ.6.20లక్షలు కేటాయించడానికి కౌన్సిల్ సమావేశం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మూలసాగరం గ్రామం సర్వే నెంబర్ 652ఏ/3లో ఎకరం 0.20సెంట్లు స్థలంను ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ కార్పొరేషన్ కార్యాలయం కొరకు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి ప్రైవేటీకరణ చేయుటకు కౌన్సిల్ ఆమోదం లభించింది. పనులు జరగడం లేదని అధికారులను అడిగినా స్పందించడం లేదని 31వార్డు కౌన్సిలర్ అనురాధ సభ దృష్టికి తేగా మున్సిపల్ ఇంజనీర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్‌కు కౌన్సిలర్‌కు మధ్య వ్యక్తిగత సమస్యలు ఉన్నాయని తెలిపారు. సమస్యలు చెప్పడం కాదు పనులు చేయండి అంటూ చైర్మన్ చైర్మన్ చెప్పగా పపదేపదే అదే సమస్యను ఎంఈ సభ ముందు ఉంచగా కాంట్రాక్టర్‌కు మీరు ఎందుకు భయపడుతున్నారని, పనిచేస్తారా లేదా అంటూ ఎంఈని కౌన్సిల్ సభ్యులతో పాటు చైర్మన్ నిలదీశారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనిచేయలేమంటే చెప్పండిడైనమిక్ అధికారులను తెచ్చుకుంటామన్నారు. అందుకు వెళ్లిపోతానని ఎంఈ సమాధానం చెప్పారు. సమాధానం చెప్పని అధికారులు కౌన్సిల్ సమావేశంలో ఉండొద్దని చైర్మన్ మాబున్నీసా అనడంతో ఎంఈ గుర్రప్ప యాదవ్ సమావేశం నుంచి వెళ్లిపోయారు.

# స్కౌట్స్ గైడ్‌తో యువతలో నైపుణ్యాలు పెంపొందుతాయి



యువతకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** స్కౌట్స్ అండ్ గైడ్‌తో యువతలో నైపుణ్యాలు పెంపొందుతాయని ఏసిఓ లియో ఆంటోని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రథమ, ద్వితీయ సోపాన పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిఓ లియో ఆంటోని, జిల్లా విద్యా శిక్షణ సంస్థ సీనియర్ లెక్చరర్ గోవిందు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రాణేష్ కుమార్‌లు మాట్లాడుతూ స్కౌట్స్ గైడ్ కార్యక్రమాలు యువతలో సమాజసేవ, నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదపడతాయని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో సహాయ పడుతుందని తెలిపారు. స్కౌట్ గైడ్ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల ఆస్తుల రక్షణ పట్ల అవగాహన కల్పిస్తాయని సహకారంతో పనిచేయడం నేర్పిస్తాయని తెలిపారు. భారత స్కౌట్స్ గైడ్ మాస్టర్ మద్దిలేటి, గైడ్ కెప్టెన్‌లు రాజీవ్ కుమారి, కళావతిలు మాట్లాడుతూ యువతలో సమాజసేవ పట్ల అవగాహన కల్పించి క్రమశిక్షణ పెంపొందిస్తాయని తెలిపారు. పరీక్షకు మొత్తం 98మంది విద్యార్థులు హాజరయ్యారని పాసైన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, హన్న సైమన్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభ



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా మహాసభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలకపల్లి రాధాకృష్ణయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, రఘునాథ్, నాగరాజు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, కోశాధికారి నాగ సురేంద్ర, రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, యాకుబ్, తదితరులు పాల్గొని సంఘం పొందుపరిచిన నియమ నిబంధనల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ మిమ్మలను నమ్మి వచ్చిన ప్రజలకు సరైన చవకైన ప్రాథ మిక వైద్యంమాత్రమే పరిధి మేరకు అందించాలని ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా మీ సేవలు ఉండాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణయ్య, జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సంఘ నియమ నిబంధనలకు లోబడి ప్రాథమిక వైద్యం అందజేస్తూ సంఘ సభ్యత్వం తీసుకున్న వారికి మాత్రమే సంఘం నుంచి సహకారం అందిస్తామని అలాగే ప్రతి సభ్యుడు ప్రతినెల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే విజ్ఞాన తరగతులకు హాజరైన గ్రామీణ ప్రజలకు చేయదగిన శిక్షణ పొందాలని తెలిపారు. పల్లెల్లో, పట్టణ మురికివాడల్లో నిబంధనలకు లోబడి ప్రాథమిక వైద్య అందజేస్తున్న గ్రామీణ వైద్యులే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు మెడికల్ షాపులలో పనిచేసేవారు ఆసుపత్రులలో పనిచేసేవారు, నాటు మందులు ఇచ్చేవారు, మొలలు చికిత్స చేసేవారు కనీస విద్యార్హత లేనివారు ఏసంఘంలో సభ్యులుగా లేనివారు ప్రభుత్వ శిక్షణకు ఎంపిక కాని వారు ఎలాంటి అర్హత లేనివారు ఎంతోమంది మా పరిధికి రాకుండా తప్పుడు వైద్యం చేస్తున్న వారందరినీ ఆర్ఎంపీలుగా మీడియా సమాజం ప్రచారం చేయడం చాలా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అమర్, కృష్ణయ్య, సైఫుల్లా, సోముల మూర్తి, వెంకటేశ్వర్లు, బాలసుబ్బయ్య, నాగరాజు, చింతలయ్య, నాగేశ్, తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారాను నిర్మూలిద్దాం.. నవోదయంకు స్వాగతం పలుకుదాం..

**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలో నాటుసారాను నిర్మూలించి నవోదయం 2.0కు స్వాగతం పలుకుదామని ఆలూరు ఎక్సైజ్ సిఐ లలితాదేవి తెలిపారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గంలో నెరణికి,కొత్తపేట,నెరణికి తాండ,కైరుప్పల, బిల్లేకల్లు, కారుమంచి తదితర గ్రామాల్లో నవోదయం2.0 ప్రచార రథాన్ని ప్రారంభించి ప్రజలకు నాటుసారా తయారి,తాగడ వల్ల వచ్చే అనారోగ్యాలను ప్రజలకు పాటలు,కథల ద్వారా తెలియచేశారు. అయా గ్రామాల సెంటర్‌లలో ప్రజలకు ప్రచార రథం ద్వారా అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఎస్సై నవీన్ కుమార్, పోలీసు సిబ్బంది విజయ్,సోమేష్,మాలవ్య పాల్గొన్నారు.

# మహిళల భద్రత మా భాధ్యత

## – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




శక్తి టీం పోస్టర్లతో విద్యార్థినీలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళల భద్రత మా భాధ్యత..మీ రక్షణే మా ధ్యేయం..అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం కర్నూలు మహిళా పిఎస్ డిఎస్పీ శ్రీనివాసాచారి పర్యవేక్షణలో మహిళా పిఎస్ సిఐ విజయలక్ష్మి ఆద్వర్యంలో కర్నూలు, సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల విద్యార్థినీలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మహిళ శక్తి యాప్‌ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈయాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూంకి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమయాల్లో మొబైల్‌ను 5సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు. దగ్గరలోని పోలీసులు 5ని॥ల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని తెలిపారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. శక్తి టీం యొక్క పనితీరు, శక్తి ఎస్ఓఎస్ యాప్ యొక్క ఉపయోగాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్, డయల్ 112,181, చైల్డ్ లైన్ 1098, కర్నూలు పోలీస్ వాట్సప్ 7777877700, టోల్ ఫ్రీ నెం 1930యొక్క ఉపయోగాలు, ప్రేమ పేరుతో జరుగుతునన మోసాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తిటీం సిబ్బంది, కర్నూలు సెయింట్ జోసఫ్ కళాశాల ప్రిన్సిపల్ శాంత, లెక్చరర్లు పల్లవి, సునీత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఫోక్సో యాక్ట్ పై అవగాహన కలిగి ఉండాలి




మాట్లాడుతున్న జడ్జి ఈ రాజేంద్రబాబు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు ఫోక్సో యాక్ట్‌పై అవగాహన కలిగి ఉండాలని స్పెషల్ జిల్లా జడ్జి ఫర్ ఫోక్సో కేసెస్ ఈ రాజేంద్రబాబు అన్నారు. మంగళవారం గార్గేయపురం గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్‌లో ఫోక్సో యాక్ట్‌పై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి పిల్లలు, అంగన్‌వాడి కార్యకర్తలు, మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి ఈ రాజేంద్రబాబు మాట్లాడుతూ లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే శిక్షలు తప్పవన్నారు. 18సం॥లలోపు పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండ ఈ ఫోక్సో యాక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లలకు ఏదైనా సమస్య వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి కాల్ చేసి చెప్పవచ్చన్నారు. ఈ సదస్సులో తాలుక ఏఎస్ఐ గోపాల్,హెచ్ఎం వెంకట రాముడు, వార్డెన్ మదారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ విజయలక్ష్మి, పద్మావతి, టీచర్స్ శారద, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్‌తో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా

## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** సిఎం రిలీఫ్ ఫండ్ బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామానికి చెందిన ఆడికే రామాంజినేయులు కొంతకాలం క్రితం అనారోగ్యంతో కిమ్స్ ఆసుపత్రి నందు హార్ట్‌సర్జరీ చేయించుకొని మృతి చెందాడు. సర్జరీ సమయంలో అయిన ఖర్చులను సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మల ఆదేశాల మేరకు మంగళవారం ఎమ్మెల్యే కోట్ల, మండల ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డిల చేతుల మీదుగా బాదిత కుటుంబానికి రూ.4.18లక్షల చెక్కును గ్రామ టిడిపి నాయకులు మోపూరి రామకృష్ణ, జి.సూర్యనారాయణగౌడ్, కించే వెంకటేశ్వర్లు, అరిగెల శివశంకర్, కరణం మహేంద్ర, మోపూరి రాంభూపాల్, ఆడికే వీరయ్య, ఆడికే ఈశ్వరయ్య, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం మృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోట్ల భరోసానిచ్చారు. ఏనుగుమర్రి టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీద సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపిన బాధితులు**



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, దొర్నిపాడుమేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు మంగళవారం సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా అందజేశారు. దొర్నిపాడు మండలంలోని దొర్నిపాడు గ్రామానికి చెందిన జేసికకు రూ. 2 లక్షలు, ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన వెంకట సుబ్రహ్మణ్యం కు రూ. 60 వేలు, కోట కందుకూరు గ్రామానికి చెందిన శుద్ధపల్లెసమీరాకురూ.2 లక్షలు,ఉయ్యాల వాడ మండలం కాకరవాడ గ్రామానికి చెందిన బి హుస్సేన్ బికి రూ.35 వేలు, రుద్రవరం మండలం డి.కొట్టాల గ్రామానికి చెందిన జి. చందనకు రూ.26 వేలు, కోట కొండకు చెందిన మేక స్వాతికి రూ.1,20 లక్షలు, సిరివెళ్ల మండలంవెంకటాపురం గ్రామానికి చెందిన పి.కామేశ్వరికి రూ.35 వేలు, ఆళ్ల గడ్డకు చెందిన రామచంద్రుడు కు రూ.25 వేలు, చాగలమర్రి మండలం



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

చిన్న వంగలి గ్రామానికి చెందిన కొర్రపాటి నాగన్నకు రూ. 53 వేలు విలువగల చెక్కులను అందజేశారు.ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని గ్రామాలలో 9 మందికి 7.54 లక్షల విలువగల చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అఖిలప్రియ కు, సీఎం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటినిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి..

**-హౌసింగ్ ఈఈ.వెంకట దాస్**
**-మండలంలో హౌసింగ్ జిల్లా అధికారుల పర్యటన**
**-ఇంటి నిర్మాణాలకు మరో యాభై వేలు అదనపు సాయం**




లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా హౌసింగ్ అధికారులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో పక్క గృహలను మంజూరు చేసిన లబ్ధిదారు లకు ప్రభుత్వం తీపికబురు అందించిదని హౌసింగ్ ఈఈ వెంకటదాస్ అన్నారు. మంగళవారం మండలంలో జిల్లా హౌసింగ్ అధికారులు ఈఈ వంకటదాస్ హౌసింగ్ డిఈ వాసుదేవరావ్‌తో కలసి పర్యటించా రు. ఈ సందర్భంగా ఈఈ హౌసింగ్ నిర్మా ణాలు మధ్యలో ఆపేసిన లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పక్క గృహ నిర్మాణాలకు లక్ష ఏనాభై వేల రూపాయలు మంజూరు చేసేది. అందుకు లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ వ్యయ భారం అధికమావడంతో నిర్మాణాలు మధ్యలోనే నిలిపేశారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ భారం తగ్గించేందుకు, ప్రభుత్వం యాభైవేల రూపాయలు అదనంగా ఇవ్వబోతుందని, అందుకు త్వరగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ. వెంకటదాస్,డిఈ. వాసుదేవరావు,ఏఈ. సుమంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రంగన్న,ఈఏ.మనోజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: ఏఎస్పీ యుగంధర్ బాబు

**శ్రీ శాంతినికేతన్ సి బి ఎస్ ఈ విద్యాసంస్థల లో ఘనంగా స్పోర్ట్స్ మానియా 2025 కార్యక్రమం**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని క్రాంతి నగర్ శ్రీ శాంతినికేతన్ సి.బి.ఎస్.ఈ విద్యాసంస్థలలో మంగళవారం శ్రీ శాంతినికేతన్ స్పోర్ట్స్ మానియా 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ఏఎస్పీ యుగంధర్ బాబు గారు, శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సూర్యదేవర సుధాకర్ మరియు శ్రీ శాంతి నికేతన్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ శ్రీమతి రమ్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ఏఎస్ పి యుగంధర్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు మరియు సమాజం సహకారంతో కల్మషం లేని సమాజాన్ని స్థాపించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలను నేర్చుకోవాలన్నారు. ఏ విద్యార్థి కూడా సెల్ ఫోన్ కు బానిసలు కాకూడదన్నారు. అంతేకాకుండా క్రీడలు అనేవి విద్యార్థి మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని, శాంతినికేతన్ విద్యాసంస్థలు నిర్మించిన చక్కని క్రీడా ప్రాంగణాన్ని వినియోగించుకొని క్రీడలను ప్రోత్సహించాలన్నారు. అపజయమే విజయానికి తొలిమెట్టుగా భావించి క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత శ్రీ సూర్యదేవర సుధాకర్ మాట్లాడుతూ క్రీడలంటే భౌతికపరమైన ఆనందకరమైన వేడుక లాంటివని,అలాంటి క్రీడలు ప్రతి విద్యార్థికి సంపూర్ణమైన సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహించడమే తమ విద్యాసంస్థల లక్ష్యం అని తెలియజేశారు. ఒక క్రీడాకారుడు జయాపజయాలను సాదరంగా ఆహ్వానించాలని, విజయానికి పొంగిపోకుండా అపజయాలకు కృంగిపోకుండా స్థితప్రజ్ఞతను చాటాలని తెలియజేశారు. ఒకసారి అపజయానికి గురైతే నిరోత్సాహపడకుండా రెట్టించిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కష్టపడితే విజయం వరిస్తుందని, అలాంటి ఈ క్రీడలు మానసిక వికాసాన్ని పెంచడమే కాక ఒత్తిడిని జయించి ఆత్మహత్యలను నివారిస్తాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కవులు , కళాకారులను ప్రోత్సహించాలి - బి.సి రాజారెడ్డి

**- కళలు, అంతరించిపోవడం బాధాకరం**
**- అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కళాకారులను ప్రోత్సహిస్తాం**

**బనగానపల్లెమేజర్,న్యూస్:**కవులు, కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అద్యక్షుడు బి.సి రాజారెడ్డి అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటిని మంగళవారం సాయంత్రం ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా నటరాజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య గురువు డాక్టర్ వంగీపురం నీరజాదేవి ఆధ్వర్యంలో శ్రీ యాగంటి ఉమామహేశ్వరుడికి నృత్య నీరాజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కవులు, కళాకారులకు ఆదరణ కరువు అవుతుండటం బాధాకరమన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కవులు, కళాకారులను ప్రోత్సహించేవారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రక్క రాష్ట్రమైన తెలంగాణలో కవులు, కళాకారులను ఎంతో గౌరవిస్తూ వారికి తగిన పారితోషికం అందిస్తున్నారన్నారు. చాలా మంది పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోతున్నారన్నారు. గతంలో ఎంతో మంది కూచిపూడి, భరతనాట్యం కథాకలి తదితర నాట్య కళలను




నేర్చుకునేవారని ప్రస్తుతం వాటివైపుదృష్టిసారించే వారు కరువయ్యారన్నారు. నాట్య కళలను ఆదరించి కళాకారులకు తగ్గ ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే అరుణభారతీ సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కవులు, కళాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. అనంతరం కూచిపూడి నాట్య గురువు నీరజాదేవికి బి.సి రాజారెడ్డి మెంమోటోను అందజేసి శాల్వతో ఘనంగా సత్కరించారు. యాగం టిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి,పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** రంజాన్ ను పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని కర్నూలు రోడ్డులోని ఈద్గా మజీద్ నందు ముస్లిం సోదరులకు(నేటీ దినపత్రిక సూర్య విలేకరి) ఎస్‌కె. దస్తగిరి మిత్ర బృందం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అదే విధంగా పట్టణంలోని జామియా మజీద్ నందు వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల జీతాలలో కోత విధించడం అన్యాయం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలలో కోత విధించడం దారుణమైన అన్యాయం అని వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా నాయకులు ఆనందబాబు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణకార్ అన్నారు. మంగళవారం గోనెగండ్ల పారిశుద్ధ్యకార్మికులతో కలసి నిరసన తెలిపారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్బాబు, కరుణాకర్ మట్లాడుతూ పారిశుధ్య కార్మికులుగా 10 మంది పనిచేస్తున్నారని వారికి గత ఏడాది మూడు నెలల వేతనం రూ.11వేల చొప్పున ఇచ్చి. ప్రస్తుతం మరో రెండు నెలల వేతనం రూ.10వేలు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. స్వఛభారత్ కార్మికులకు కొందరికి రూ.6వేలు, మరి కొందరికి రూ. 5వేల ఇవ్వడం ఏమిటన్నారు. ఇలా వేతనం లో కోతలు విధించాడం దారుణం అని వారు తెలిపారు. ఇప్పటికి కైన వేతనాలు సమానం గా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లింగన్న, వరలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, మధుమతి, స్రవంతి, ఎసేతరమ్మ, ఆదిలక్ష్మి, నరేష్ రాజు, రాములమ్మ, వీరలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు.




పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా నాయకుడు

## ఎమ్మెల్యే బీవీతోనే పట్టణాభివృద్ధి

**టీడీపి 2వ వార్డు ఇంఛార్జీ తురేగల్ నజీర్**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** బీవీ కుటుంబంతోనే ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని 2వ వార్డు టీడీపి ఇంచార్జి తురేగల్ నజీర్ అహమ్మద్ అన్నారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే 2వ వార్డులో ఎమ్మెల్యే చొరవతోపైప్‌లైన్, కల్వర్టు,సీసీరోడ్డు నిర్మాణం పనులు మంగళవారం వారు పనులను పరిశీలించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పట్టణంలో ఒక్క అభివృద్ధి కూడా చేసింది లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే బీవీప్రతి వార్డునుపార్టీలకు అతీతంగా సుందరంగా తయారు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అన్ని వార్డుల్లో ఎక్కడ చూసిన సీసీ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. రానున్న 6 నెలల్లో పట్టణం అంతా రూపురేఖలు మారుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు టీడీపి కార్యకర్తలు భూత రమేష్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ వాల్మీకి రాజు, సరోజమ్మ, రాజేశ్వరి ఇంకా తదితరలు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న నాయకులు

## తాళం వేసిన ఇంట్లో చోరీ..

**నాలుగు తులాల బంగారు ఆభరణాలు అప హరణ**

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలోని ముజఫర్ నగర్‌లో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి నాలుగు తులాల బంగారు నగలను ఎత్తుకుపోయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముజఫర్ నగర్‌లో నివాసం ఉంటున్న కే వెంకటేశ్వర్లు ఓ ఫంక్షన్ నిమిత్తం కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి 23 వ తారీఖున కోయిలకుంట్లకు వెళ్ళాడు. తిరిగి 24 వ తారీఖున ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా కూడా పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగిందని గమనించిన వెంకటేశ్వర్లు నాలుగో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. వెంటనే నాలుగో పట్టణ ఎస్ఐ షామీర్ భాష సంఘటన స్థలానికి వెళ్లి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఫిర్యాదుదారుడు తన ఇంట్లో ఉన్న మూడు తులాల బంగారు నక్లెస్ తులం ఒక జత కమ్మలు దొంగతనాన్ని గురయ్యాయని బుధవారం స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడు వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మున్సిపాల్టీ పరిధిలోని చింతకుంట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించి టూత్ పేస్టు, బ్రష్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ పిల్లలు బ్రష్ బాగా చేయకపోతే అనేక దంత సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వివరించారు.టిడిపి నాయకులు సిద్దం రెడ్డి జాఫర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శోభా వివేకవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీన, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ ఉషారాణి, చార్టెడ్ ప్రెసిడెంట్ టీఎంసీ గాయత్రీ దేవి, సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కలిసిన ఏజీపీ బాలగుర్రెడ్డి



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వక కలిసిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ సీనియర్ మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా(ఏజిపి) గా నియమితుడైన కమతం బాలగుర్రెడ్డి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియభార్గవరామ్ దంపతులు ఏజిపిగానియమితుడైన కమతం బాల గుర్రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో5వఅదనపు జిల్లా కోర్టు ఏపీపీ శివప్రసాదరావు,సీనియర్ న్యాయవాదిశివరామిరెడ్డి,రమణయ్య తదితరన్యాయవాదులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలి

**చిన్న వ్యాపారస్తుల సంఘం వినతి**



అధికారికి వినతిపత్రం అందిస్తున్న చిన్నవ్యాపారస్తులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రంలోని పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, పట్టణంలోని వీధులు తిరుగుతూ వ్యాపారాలు చేసుకుంటున్న వీధి వ్యాపారస్తులకు సుంకాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం చిన్న వ్యాపారస్తుల సంఘం వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శికి ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వ్యాపారస్తులు, వీధుల వెంట తిరిగి వ్యాపారం చేసుకునే వారు సుమారు 500ల కుటుంబాలు జీవినోపాధి పొందుతున్నాయని, ఇలాంటి చిన్న వ్యాపారస్తులకు సుంకం భారంగా మారిందన్నారు. అలాగే ఆదివారం జరిగే సంత మార్కెట్లో వీధిలైట్లు, త్రాగునీరు చాలా ఇబ్బందిగా అవుతుందని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు బి.మాధవస్వామి, చిన్న వ్యాపారస్తుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కే.అనీల్, సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, రాజు, చిన్నవ్యాపారస్తులు పాల్గొన్నారు.

## వందశాతం ఇంటిపన్నులు చెల్లించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామంలో వంద శాతం ఇంటిపన్ను, నీటి పన్ను వసుళ్ల చేయాలని గ్రామ మేజర్ సర్పంచ్ హైమా వతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ అన్నారు.మంగళవా రం గోనెగండ్లలోని ప్రధాన విదులలో పెరుకుపోయిన చెత్తను గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, పంచాయతి కార్యదర్శి సతీష్‌లు శుభ్రం చేయించారు. అనంతరం దోమలు,ఈగలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ను చల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు ఇంటి పన్ను, నీటిపన్నులను మార్చిలోపు వందశాతం పూర్తిచేయాలన్నారు. పన్నుల వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిం చరాదన్నారు. ప్రభుత్వం ఇటీవల వ్యర్థంపై యుద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామంలోని నీటి ట్యాంక్లు శుభ్రం చేయడం, పైపులైన్ లీకేజీలను మర్మత్తు చేయడం, ఇంటింటికి వెళ్లి పరసరాల పరిశుభ్రత గురించి వివరించడం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్య క్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్, సుబాన్, అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ లు తెలిపారు. మంగళవారం వారు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. మొత్తం మూడు కంపెనీలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. జాబ్ మేళాకు పదో తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, పీజీలు చదువుకుని 18- 35 సంవత్సరాల వయస్సు ఉన్న యువతీ యువకులు అర్హులని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నేతృత్వంలో చేపడుతున్న ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు. మరింత సమాచారం కోసం 7799494856, 96427 35717 అనే నంబర్లను సంప్రదించాలన్నారు.

## రైతులు రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి



రీ సర్వేపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ సుభద్ర

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సుభద్ర రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడు అంకాలమ్మ గుడి ఆవరణంలో రీ సర్వేపై రైతులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుభద్ర మాట్లాడుతూ రైతులు రీ సర్వేలో భూముల సరిహద్దులను మరియు విస్తీర్ణం ఎక్కువ తక్కువ తేడాలను సరిచూసుకొనే అవకాశం ఉంటుందని కావున రైతులందరూ గ్రామంలో త్వరలో చేపట్టే రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రీ సర్వేలో పేరు తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుభద్ర, డిప్యూటీ తహశీల్దార్ మాధవ్, జెడ్‌పిటిసి శకుంతల రెడ్డి, వి.ఆర్.ఒలు నాగేష్ , సావిత్రి, సర్వేయర్లు, గంగాధర్, నాగార్జున, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం, కమనీయం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని మూదురాళ్లపల్లె గ్రామంలో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రావణ నక్షత్రం సందర్భంగా ఉభయదారులు మైలారు శ్రీనివాసులు, మైలారు మురళి దంపతులఆధ్వర్యంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం రమణీయంగా, కమనీయంగా జరిగింది. శ్రీవెంకటేశ్వరస్వామి జన్మనక్షత్రమైనశ్రావణ నక్షత్రం రోజున ప్రతి నెల స్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఇక్కడ ఆన వాయితీ. అదే విధంగా ఈ నెల 25వ తేదిన శ్రావణ నక్షత్రం రోజున నిర్వహించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం సందర్భంగా ప్రముఖ అర్చకులు కైప వెంకటేశ్వర శాస్త్రి వేద మంత్రోచ్చారణలతో కళ్యాణ క్రతువుల్లో భాగంగా ఉదయం గణపతిపూజ, పున్యహ వాచనం, కంకణ ధారణ, పట్టు వస్త్రాల సమర్పణ. 11.30 గంటల నుండి 12.45 గంటల సుమూహుర్తంలోని అభిజిత్ లగ్నం లో మంగాళ్య ధారణ, తలంబ్రాలు తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా అధిక సంఖ్యలోపాల్గోన్న భక్తుల సమక్షంలో కమణీయంగా, రమణీయంగాజరిగింది. స్వామి అమ్మవార్లను పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఉభయదారుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. వైఎస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ. పులిచిన్న ఓబుల్రెడ్డి, పులి మహేశ్వరరెడ్డి సుదర్శనరెడి తదితరులు పాల్గొన్నారు.



## సబ్సీడీ వ్యవసాయ యత్రిక పనిముట్లకు గడువు పెంపు



రైతులతో మాట్లాడుతున్న ఏఓ.మల్లేష్ కుమార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ యత్రిక పనిముట్లకు ఈనెల 31వరకు గడువు పెంచినట్టు మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్రికరణ పనిముట్లు తీసుకోవాలి అనుకున్న రైతులు ఈనెల 31వరకు వారి వారి గ్రామ రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ ఇంచార్జి అధికారుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రబీ సీజన్ శనగలను ప్రభుత్వానికి విక్రయం చేయాలకున్నవారు ప్రభుత్వ మద్దతుధర క్వింటా కు 5,650/- రూపాయల ప్రకారం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ అవకాశాని రైతు సోదరులు వినియోగించుకోవలన్ని మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్ కుమార్ తెలిపారు. ఏఓ. మల్లేష్ కుమార్,విఏఏలు అఫ్రిన్,భరత్,ఎంపి ఈఓ. వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)



సమావేశానికి హాజరైన అధికారులు

ఆదేశించారు. డబ్ల్యూ, సిడబ్ల్యూ పనులకు సంబంధించి ఐసిడిఎస్ అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని వారి శాఖకు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు తాగునీటి సరఫరా పథకాలకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. నీటి పారుదల శాఖ అధికారులు అన్ని ప్రాజెక్టులకు నీటి సరఫరా చేస్తున్నందున గ్రామీణ నీటి సరఫరా విభాగపు అధికారులు ఏప్రిల్ 14నాటికి అన్ని సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌లను పూర్తి సామర్థ్యంతో నిల్వ చేసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో నీటి వృధా అరికట్టుటకు పైప్‌లైన్ లీకేజీలను వెంటనే రిపేరి చేయాలని జిల్లా పంచాయతీ అధికారులకు తెలిపారు. మండల పరిషత్ లందు చేతి పంపు నిర్వహణ కొరకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేయుటకు తగు చర్యలు చేయాలని ఎంపిడిఓలకు ఆదేశించాలని సిఈఓకు సూచించారు. ఈ సమావేశంలో జడ్‌పి సిఈఓ జి నాసరరెడ్డి, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు కె నాగేశ్వరరావు, అమల, మైనర్ ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ, జిల్లా పంచాయతీ అధికారులు, స్త్రీ సంక్షేమ శాఖ,ఉమ్మడి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు కోతలేకుండా సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఇవ్వాలని కోరా

- **ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథి**



బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నటువంటి ఆదోని నియోజకవర్గంలో.. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఎలాంటి కోతలు లేకుండా అధిక మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎంవో ఆఫీస్ ను తాను కోరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులనుబాధితులకుపంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స తీసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 18 మందికి రూ.19,44,600 విలువ చేసే చెక్కులు అందించామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బాధితులకు ఆసుపత్రుల్లో పెట్టిన ఖర్చులకు దరఖాస్తు చేసుకుంటే వారికి కేవలం 15శాతం నుంచి 30శాతం మాత్రమే చెల్లించేదని ఆయన గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆదోనిలోని బాధితులకు ఇప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ శాతం కూడా పెరిగిందని పేర్కొన్నారు. ఆదోని ప్రాంతంలోని సామాన్యుల చికిత్సకయ్యే ఖర్చు వారికి ఎలాంటి ఆర్థిక భారం కాకూడదని భావించాను. అందుకే ధరఖాస్తు చేసుకున్న ఆదోనికి చెందిన ప్రతీ రోగికి కనీసం 80 నుంచి 90 శాతం వరకు సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేవిధంగా చూడాలని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సారా విక్రేత రిమాండ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజానగర్ కాలనీలో నివాసముంటున్న చాకలి రామకృష్ణ అనే వ్యక్తి సారా విక్రయిస్తుండగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తాలుక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రామానికి చెందిన రామకృష్ణ గత కొంతకాలంగా ప్రజానగర్ కాలనీలో నివాసముంటున్నాడు. ఎక్కువ ఆదాయం వస్తుందని వేరే చోట నుండి నాటుసారాను తెచ్చి విక్రయిస్తున్నాడన్న సమాచారంతో తాలుక పోలీసులు సోమవారం రాత్రి దాడి చేసి అతని వద్ద ప్లాస్టిక్ బిందెలో ఉన్న 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్టు చేశారు. మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు తాలుక ఏఎస్ఐ చెన్నయ్య తెలిపారు.

సూర్య

బుధవారం | 26 మార్చి 2025

- ఉపాధి హామీలో భాగంగా చెరువులో పనులు చేపట్టని వైనం..
- వంద ఎకరాలకు సాగు నీరందిస్తున్న చెరువు..
- నాడు చంద్రబాబు రాకతో ముళ్ల కంపను తొలగించిన అధికారులు..
- నేటి వరకు మళ్లీ చెరువులో ఎలాంటి పనులు చేపట్టని వైనం..

## కంపచెట్లతో నిండిపోయిన..
# కురువళ్లి చెరువు

**ఆలూరు,మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలం లోని కురువళ్లి గ్రామంలో సర్వే నంబరు 8,9 లలో 116 ఎకరాల విస్తీర్ణంలో చెరువును నాటి పెద్దలు ఏర్పాటు చేశారు. చెరువులో నీరు నిండితే దాదాపు వంద ఎకరాలకు పైగా సాగునీరు అందుతుంది. 2014-19 మధ్య లో చంద్రబాబు ఎన్నికల పర్యటనలో భా గంగా కరువళ్లి చెరువులో బారీ బహిరంగ సభ ఏర్పా టు చేయడంతో అధికారులు హు టాహుటిన చెరువులో ఉన్న ముళ్ల కంపను తొలగించి గట్టును భద్రం చేశారు. అనంతరం వచ్చిన వర్షాలకు చెరువు నిండి రైతులు వరి పైరు సాగుచేసుకున్నారు. అయితే గత మూడేళ్లుగా చెరువులోకి వరదనీరు రావడం తగ్గిపోయింది. దీంతో గ్రామస్థులు చెరువు లో ముళ్ల కంపను తొలగించి గంతలు తవ్వ డం వల్ల వరదనీటిని చాలా రోజులు నిల్వ ఉంచవచ్చని పలుమార్లు గ్రామ, మండల అదికారులుకు ఉపాధి హామీ అధికారులుకు విన్నవించినా చెరువులో ఉన్న ముళ్ల కంపలు ఇతర వాటిని తొలగించి చెరువును శుభ్రం చేయక పనికిరాని ఉపాధి పనులు చేపడుతున్నా రని వాటివల్ల ప్రజలు ఉపయోగం లేదని సర్పం చ్ రవికుమార్‌తో పాటు పలువురు గ్రామస్థులు రాముడు,శివ తదితరులు తెలిపారు. కావున ఎక్కడో వంకలు,బీడు భూముల్లో చేపడుతు న్న ఉపాధి పనులను అపి చెరువులో పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. చెరు వు లో పనులు చేపట్టాలని ఉపాధి అధికా రు లుకు,ఎంపిడిఒకు విన్నవించాము.. సర్పంచ్ రవికుమార్. కురువళ్లి గ్రామంలో ఉన్నటు వంటి చెరువులో దాదాపు 116 ఎకరాలు ఉం దని వరదనీటిని నిల్వ చేస్తే కింద ఉన్న బోర్లు, బావులు మంచినీరు వస్తుందని అలాగే రైతులు తమ పంటలు సాగు చేసుకుంటారని సర్పంచ్ రవికుమార్ తెలిపారు. చెరువులో ఉపాధి పను లు చేపట్టాలని గ్రామ తీర్మానం ఇచ్చినా పనులు చేపట్టకుండా గ్రామం బయట బీడు భూముల్లో పనులు చేస్తున్నారని చెరువులో ముళ్ల కంపను తొలగిస్తే నీరు నిల్వ ఉండి చేపపిల్లల పెంపకా నికి కూడా ఉపయో గపడుతుందని ఉపాధి అధి కారులు వెంటనే చెరువులో ఉపాధి పను లు ద్వారా పనులు చేపట్టాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.



## శ్రీశైల మల్లన్న సేవలో కర్ణాటక రాష్ట్ర గవర్నర్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ మంగళ వారం దర్శించుకున్నారు. హైద రాబాద్ నుంచి ప్రత్యేక కాన్వా య్ లో ఆయన శ్రీశైలంలోని శంకర అతిథి గృహానికి చేరుకు న్నారు. అతిథి గృహం వద్ద పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న గవర్నర్కు దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు,అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. శ్రీ స్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనలు అందించగా ఈవో శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాలు,జ్ఞాపికతో సత్కరించారు.



గవర్నర్కు శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటం అందజేస్తున్న ఈవో

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధుల పై రివ్యూ మీటింగ్

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్ధి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి మంగళవారం కోర్టు కాంపౌండ్‌లోని న్యాయ సేవాసదన్ నందు లీడల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారం మొ దలగు అంశాలను వివరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సులోచన పాల్గొన్నారు.



రివ్యూ మీటింగ్ నిర్వహిస్తున్న లీలా సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషాద్రి

## పన్ను బకాయిలపై 50 శాతం మాఫీ
# సద్వినియోగం చేసుకోండి : కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 46ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను బకాయిలపై 50శాతం వడ్డీ మాఫీ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ యస్ రవీంద్రబాబు వినూత్నంగా బకా యిదారులకు సచివాలయ సిబ్బం దితో మంగళవారం వాట్సప్ ద్వారా లేఖ పంపారు. నగరంలోని ఆస్తి పన్ను, తాగు నీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను రాబట్టేం దుకు వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్తున్న కర్నూలు నగర పాలక సంస్థ మరో కార్యక్రమా నికి శ్రీకారం చుట్టింది. కొన్నేళ్లు గా బకాయిలు చెల్లించాలని వివిధ రూపాల్లో కోరుతున్నప్ప టికీ కొంతమంది బకాయిదారు లు మొండిగా వ్యవహరించడం అంగీకరించలేమని కమీషనర్ లేఖలో పేర్కొన్నారు. చెత్తసేకరణ, వ్యర్థాల తొలగింపు, పూడికతీత పనులు, రహదారుల పరిశు భత, శునకాల బెడద నియంత్ర ణ, తాగునీటి సరఫరా, వీధిదీ పాలు, రహదారుల నిర్వహణ, ఉద్యానవనాల నిర్వహణ, మురు గు కాలువల నిర్మాణాల అవస రం పౌరులకు ఎంతుందో వీటి కోసం నిధులు సమకూర్చు కోవడం కూడా అంతే అవ సరమని స్పష్టం చేశారు. మొండి బకాయిదారులపై తమకున్న విచక్షణ అధికారము ఉపయో గించి చట్టప్రకారంగా మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రయోజనాలు పొందుతూ పన్నులు చెల్లిం పునకు జాప్యం చేయడం తగదని సత్వరమే తమ పన్నులను చెల్లించాలని కమీషనర్ బకాయి దారులకు హితవుపలికారు.



మున్సిపల్ కమీషనర్ రవీంద్రబాబు

## 30న ఉగాది సంబరాలు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 30వ తేదీన ఆదివారం సాయంత్రం 5.30గంటలకు టీజీవి కళాక్షేత్రంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నట్లు టీజీవి కళాక్షేత్రం అధ్యక్ష, కార్యదర్శులు పత్తి ఓబులయ్య, మహమ్మద్ మియాలు ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.30గంటలకు కృష్ణ బృందంతో నాదస్వరకచేరితో సంబరాలు ప్రారంభమవుతాయని అనంతరం భానుస్వామి పంచాంగ శ్రవణం కరీముల్లా బృందం సంగీతం, నృత్య ప్రదర్శనలు ఇనాయతుల్ల బృందం ఉగాది కవి సమ్మేళనంతో కార్యక్రమాలుంటాయన్నారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన 9మంది ప్రముఖులకు ఉగాది పురస్కారాలు ప్రకటిస్తారని తెలిపారు. విద్యారంగంలో జి పుల్లయ్య, పద్య నాటకంలో దస్తగిరి, సంగీతంలో గీతాంజలి, సాహిత్యంలో జంధ్యాల రఘుబాబు, నృత్యంలో పి మీనా సాయితో పాటు మరికొంతమందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్,రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌తో పాటు అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.



గాయాలను చూపుతున్న అర్చకులు శ్రీనివాస శర్మ

## కొలనుభారతిలో పని చేసే..
# అర్చకుల మధ్య ఘర్షణ
### - ఆలయ ప్రధాన అర్చకునిపై మరో అర్చకుడు దాడి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొలనుభారతి క్షేత్రంలో పని చేసే అర్చకుల మధ్య విధుల కోసం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘర్షణలో ఆలయ ప్రధాన అర్చకుడు, వంశపారంపర్య అర్చకులైన శ్రీనివాస శర్మ, ఆయన భార్య పైన దాడి చేసి గాయం చేసినట్లు శ్రీనివాస శర్మ తెలిపారు. కొలనుభారతి క్షేత్రంలో వంశపారంపర్య అర్చకుడిగా శివపురం గ్రామానికి చెందిన శ్రీనివాస శర్మ విధులు నిర్వహిస్తున్నారు. అదే క్షేత్రంలో దినసరి వేతనం కింద అదే గ్రామానికి చెందిన చక్రపాణి శర్మ పని చేస్తున్నారు. ఇరువురి మధ్య గత కొన్ని నెలల నుంచి విధుల కోసం ఘర్షణ జరుగుతుంది. ఈ ఘర్షణ సోమ వారం రాత్రి స్వల్ప వివాదానికి దారి తీసింది. విధుల కోసం సామరస్యంగా పరిష్కరించు కుందామని చక్రపాణి శర్మ ఇంటి వద్దకు శ్రీనివాస శర్మ తన భార్యతో కలిసి వెళ్లారు. ఆ సమయంలో మాటామాటా పెరిగి చక్రపాణి శర్మ, అతని భార్య ఇరువురు కలిసి ప్రధాన అర్చకుడు శ్రీనివాస శర్మ, అతని భార్యపై కర్రలతో దాడి చేసినట్లు తెలిపారు. దీంతో శ్రీనివాస శర్మకు భుజం, చేతులపైన గాయాల య్యాయని బాధితులు వాపోయారు. గత కొన్ని నెలల నుంచి క్షేత్రంలో విధుల కోసం తనను మానసికంగా చక్రపాణి శర్మ వేధిస్తు న్నారని శ్రీనివాస శర్మ వాపోయారు. చక్రపాణి శర్మను కొలనుభారతి క్షేత్రం నుంచి సస్పెండ్ చేసి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపైన దేవస్థానం అధికా రులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. క్షేత్రంలో ఇంత జరుగుతున్నా దేవస్థానం అధికారులు అటువె పు కన్నెత్తి చూడకపోవడం సోచనీయం. ఇరువురు పురోహితుల మధ్య ఘర్షణ పడట ంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై దేవస్థానం ఈఓ రామలింగా రెడ్డిని వివరణ అడుగగా ఇద్దరు అర్చకులు ఘర్షణ పడిన సమాచారం తన దృష్టికి వచ్చింద న్నారు. క్షేత్రానికి వెళ్లి ఇరువురిపై విచారణ చేపడతామని తెలిపారు.

## ప్రజల సంక్షేమమే.. మా ప్రధాన లక్ష్యం
### డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యమని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణ ంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మంగళవారం ఆర్‌డిఓ, ఎంపిడిఓ, నేషనల్ హైవే అథారటీస్, ఇరిగేషన్, ఫారెస్ట్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయితీరాజ్, విద్యుత్ మరియు మూడు మండలాల తదితర శాఖలకు సంబందించిన ఇంజనీర్లు, ఇతర అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. అనంతరం వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్ట్‌ల పురోగతి, వాటి సమస్యలు, భవిష్యత్తు కార్యచరణలపై సుదీర్ఘంగా అధికారులతో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చర్చించారు. అదేవిధంగా నియోజకవర్గంలో నేషనల్ హైవే రహదారి విస్తరణ, కాలువల మరమ్మతులు, భూసేకరణ సమస్యలు, అటవీ భూముల పరిరక్షణ, సాగునీటి ప్రాజెక్ట్‌లు, నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యల వంటి కీలక అంశాలను ఎమ్మెల్యే కోట్ల సమీక్షించారు. స్థానికంగా ఉన్న రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోట్ల అధికారులను ఆదేశిం చారు. ప్రాజెక్ట్‌ల ద్వారా సౌకర్యవంతమైన రోడ్డు సౌలభ్యం, సాగునీటి వసతులు, అటవీ పరి రక్షణ, భూసేకరణ సమస్యల పరిష్కారారం జరగాలని, అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో ప్రజలకు మేలు జరిగే విధంగా పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం అధికా రులకు సమస్యల పరిష్కారానికి త్వరితిగతిన పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కోట్ల సూచనలిచ్చారు.



సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల